


దమ్మతమరి సంజీవరావు

వాడు రామ్మూర్తి. నక్కలయితే కాదు. వాళ్లలా కత్తు చ్చుకుని పీకలు కోయడు. కానీ, అన్నీ వక్రలయితే భావాలే వాడివి. పాతంటే గిట్టదు వాడికి. సమాజం తనకి పట్టిన పాతభావాల బూజుని దులుపు కోవాలంటాడు.

చాలా విచిత్రమయిన మనిషి. కాని మంచివాడు. నాకు మిత్రుడంటూ ఉన్నా డంటే వాడు రామ్మూర్తే. మా స్నేహం ఇప్పటిది కాదు. పలకా బలపం చేతిలో పట్టుకుని అ ఆ లు నేర్చుకునే వయసు నుంచీ, గడ్డానికి సబ్బురాసి రేజర్లు నుప యోగించి నీటుగా కాలేజీకి వెళ్లే వరకూ కలసి చదువుకున్నాం.

మొదట్నుంచీ రామ్మూర్తిది ఒక రక మైన స్వభావం. చేయాలనిపించిన పనిని చేసి తీరేవాడు. ఆ తర్వాత పర్యవ సానం ఎలా ఉంటుందన్న ఆలోచన గానీ భయంగానీ లేదతనికి.

నా స్వభావం అందుకు పూర్తిగా విరుద్ధం. ప్రతి చిన్న విషయానికీ భయం బిడియం అడ్డు వచ్చేవి నాకు. రామ్మూ ర్తిలా ధైర్యం, తెగువ నాకుండేవి కాదు. కానీ ఇవేవి మా స్నేహాని కడ్డంగా నిలవ లేదు.

తొమ్మిదో క్లాసులో కాబోలు జరిగిన సంఘటన ఒకటి గుర్తుకు వస్తోంది.

తెలుగు మేష్టారంటే మాకందరికీ హడలు. నున్నటి బోడి గుండు. మధ్యలో పిలక. చూపుల్లో అగ్ని. చేతిలో బెత్తం. ఆయన కనిపిస్తే చాలు బిక్క చచ్చి పోయేవాళ్లం. కానీ, రామ్మూర్తి ఇదంతా పట్టించుకునేవాడు కాదు.

ఒకసారి చంపకమాల పద్యం ఒకటి వప్పజెప్పమన్నారు. రామ్మూర్తి చదువు కుని రాలేదు. నేనూ అంతే. నాకు చాలా భయం వేసింది. నిబ్బరంగా ఉన్నది ఒక రామ్మూర్తి మాత్రమే.

చివరి బెంచిలో పక్క పక్కనే కూచున్నాం. చదువుకుని రాని వారినంద రినీ ఒక పక్కన నుంచో పెట్టారు. అందరి వంతూ పూర్తయాక వాళ్ల వీపులు చిట్లిపోతాయ్.

రామ్మూర్తి వంతు వచ్చింది. అంతకు ముందే వాడు పుస్తకం ముందు బెంచీ మీద తెరిచి ఉంచాడు. చూసుకుంటూ పద్యం చదివాడు. దూరంగా కుర్చీలో కూచున్న మేష్టారికి రామ్మూర్తి చేసిన

పని కనిపించలేదు.

తర్వాత నా వంతు:

వణుకుతూ నించున్నాను. రామ్మూర్తి నన్ను మోచేత్తో పొడిచి పుస్తకం చూడమన్నట్టు సైగ చేశాడు. నాకు భయం వేసింది. ముచ్చెమటలు పోశాయి. ఎంత ప్రయత్నించినా పుస్తకం వేపు కళ్ళు తిప్పలేక పోయాను.

దాని ఫలితంగా నా చేతులు వాచి పోయేయి. నామీద దెబ్బలు వర్షంలా పడ్తుంటే రామ్మూర్తి మేష్టారి వేపు కోపంగా చూడ్డం నేను గమనించాను.

మరునాడు మేష్టారు రాలేదు. ఆ మరునాడు మేష్టారు తలకి కట్టుకట్టి ఉంది. ఆపని ఎవరు చేశారో నాకు ఒక్కడికే తెలుసు. నిజాన్ని దాచుకున్నాను.

బడి అయిపోయిం తర్వాత ఒంటరిగా ఉన్నప్పుడు చెప్పాడు రామ్మూర్తి. గోడ చాటు నుండీ రాయి విసిరాడట.

'పాపం' అన్నాను.

'పిరికి వెధవ్వి' అన్నాడు.

'ఎవరయినా చూసుంటే? ఏమయేది నీ ధైర్యం?' అడిగాను.

'ఏం భయమా? చూస్తే చూశారు. నాలుగు తన్నేవారు. అంతేగా... దెబ్బకు భయపడేరకం కాదోయ్ ఇది, నేను చేయదల్చుకున్నదేదో చేశాను. ఆ తర్వాత ఏమయినా ఫర్వాలేదు. నేను సిద్ధమే ... అయినా ఆతనికి మనల్ని కొట్టే అధికారం ఉన్నప్పుడు మనకి మళ్ళీ కొట్టే అధికారం ఎందుకు లేదు?' వాడి తత్వం తెలిసున్న నేనే ఆశ్చర్యపోయాను వాడి మాటలు విని.

# మరబొమ్మ

పెద్దయి కాలేజీలో చేరిన తర్వాత అవే మాటలు మరో రూపంలో చెప్పేవాడు. 'నేను నమ్మిన ఆశయాల కోసం ఏమయినా చేస్తాను.'

మరో నమ్మకం వాడిది. దేవుడి మీద నమ్మకం లేదు. ప్రపంచాన్నంతటినీ ఏదో అజ్ఞాత శక్తి పాలిస్తోందని నా వాదం. ఆ మాటే వాడి ముందంటే అదంతా వో ఫార్సు అని కొట్టేసేవాడు. 'ఒరేయ్! అందర్నీ రక్షించగలవాడు దేవుడు అన్నావుగా. మరి ఏడీ! కరువు కాటకాల్లో చచ్చిపోతున్న మనుషుల్ని ఆదుకోడేం? వరదల్లో మునిగిపోతున్న ప్రజలకి చేయి అందివ్వడేం?'

నేనేం చెప్పగలను?

ప్రతివారం గుడికెళ్ళటం అలవాటు నాకు. ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ముందు చేతులు జోడించి నిలబడి అదో విధమయిన తృప్తి, ఆనందం పొందేవాడిని నేను. ప్రతిసారీ నాతోపాటు అక్కడిదాకా వచ్చి గుడి బయటే ఉండి పోయేవాడు రామ్మూర్తి.

ఒకసారి బలవంతం మీద లోపలికి తీసుకెళ్ళాను. వరుసలో నిలబడి దేవుడి దగ్గరికెళ్ళేసరికి అరగంట పట్టింది. ఆ అరగంట సేపూ ఆ మూర్తి యిలవేపు చూస్తూ నిలబడ్డాడు రామ్మూర్తి.

విగ్రహం ముందుకొచ్చేసరికి చేతులు జోడించి అందరిలాగే భక్తిగా కళ్ళు మూసుకున్నాడు. ఆశ్చర్యం వేసింది నాకు. మనసులోనే దేవుడికి కృతజ్ఞత అర్పించుకున్నాను – రామ్మూర్తిని మార్చినందుకు.

బయటకు వచ్చేక అదేమాట అన్నాను వాడితో. గలగలా నవ్వేడు. నాకేం బోధపడక తెల్లబోయేను. కాసేపయిం తర్వాత తన నవ్వాపి అసలు సంగతి చెప్పేడు. వాడు అక్కడికి వెళ్ళేసరికి దక్షిణ కోసం పూజారి చేయి జాపాడట. అది గమనించకుండా ఉండనట్టు ఉండాలని అలా చేసేడట వీడు. 'ఇదర్రా నీ గుడి!' మళ్ళీ నవ్వేడు.

నాకూ నవ్వు వచ్చింది.

విచారమూ కలిగింది.

మరో సంవత్సరం గడిచిపోయింది.

పరీక్షలయిపోయాయి. సెలవులు.

ఓరోజు—

మధ్యాహ్నం కుర్చీలో కూచుని శరత్‌ది 'భారతి' చదువుతున్నాను. గాలి దుమారంలా వచ్చాడు రామ్మూర్తి గదిలోకి.

'ఏం చేస్తున్నావోయ్?'

'కనిపించటంలా! చదువుతున్నాను.'

'ఎప్పుడూ ఏం చదువుతావోయ్? ... వల్ల కాదు...' నా చేతిలోని పుస్తకం విసిరేశాడు. మళ్ళీ తీసుకున్నాడు. 'శరత్‌దా'ని తల వంచింది, కొన్ని పేజీలు తిప్పి 'శరత్ రచనలు నాకు నచ్చవోయ్' అన్నాడు పుస్తకం గిరాటేసి.

'ఎందుకో?' అడగకూడదనుకుంటూనే అడిగాను.

'ఎందుకేమిటోయ్?... శరత్ సృష్టించిన పాత్రలన్నీ చూశావా. అన్నీ 'సబ్‌మిసివ్' ఇన్ నేచర్. పరిస్థితులకెదురు నిలిచి పోరాడగల ధైర్యం లేనివాళ్ళు. హీరోలకందరికీ కష్టాలే. ఆ కష్టాలను మరిచిపోవటానికి వాళ్ళలో కొన్ని బలహీనతలు. ఇక ఆడవాళ్ళున్నారు. చాలా మంచి వాళ్ళు. అలాంటి వాళ్ళ గురించి చాలా మాట్లాడరు. ఎందుకోయ్ ఆ మంచితనం? 'దేవదాసు' చదివేవా? మంచి పుస్తకం. సుఖపడాలనుకొన్న ఆడదాని కంత ఎగు



మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సాల్
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!

DOL-327 TEL



నెలకు రు. 10 వంతున వాయిదాల
చెల్లింపు ద్వారా



"స్టాండర్డ్" ఆల్‌వరల్డ్
(జపాన్ మాడల్) ట్రాన్సి
స్టర్ 3 బ్యాండ్స్,
ట్రాన్సిస్టర్స్ ధర రు.300 నైట్ ల్యాంపు
ఉచితం. నేడే ఆర్డరు పంపండి.

CAPITAL AGENCIES
Roopnagar, Delhi-7.



మీ అనారోగ్యమే. బలహీనతా:



స్త్రీసంజీవి నెం 4
ప్రదరాంతక్

వివరములకు, ఉచిత పుస్తకం
శ్రీ నాగార్జున మూలికా కుటీరం
రైల్వే స్టేషన్ వద్ద — రామాలయంవీధి
తెనాలి — 2.


# కోరిక

ముఖం తుడుచుకున్నాడు.

'పిచ్చిశంకరం! ఈ మాత్రానికే ఇదై పోవాలిరా? ఇటువంటి సమయాల్లో మనిషికి కావలసింది ఏడుపు కాదురా. ధైర్యం. పదపద ముందు కాఫీతాగుదాం' శంకరం చేతిని పట్టుకుని హోటల్‌కు లాక్కెళ్లాడు.

'ప్రొద్దుటనుంచీ అప్పు కోసం తిరుగుతున్నా. నాలాంటి పేదవాడికి అప్పెవరిస్తార్రా? ఇప్పుడు నా బ్రతుకెక్కరీదెంతో తెలుసా? రెండు రూపాయలు. జేబులో ఉన్న ఈ రెండు రూపాయలూ ఐపోతే... చావు బతుకుల మధ్య వున్న నా భార్యా, ఐదేళ్ల పాప, మూడేళ్ల బాబూ, ముసలితల్లి అందరం ఒక్కసారిగానే కట్టకట్టుకుని చచ్చిపోతాం. నిజంరా చలపతీ! సగటు మనిషి ఇంతకంటే ఇంకేమీ చేయలేడు! పేదరికం మనిషిని తినేస్తుందిరా...'

'ఇవ్వన్నీ ఎందుకురా. నీ భార్యకొచ్చిన ప్రమాదం ఏమీ వుండదు.'

'చలపతీ! నీదగ్గర డబ్బుండదని నాకు తెలుసు. అయినా అడుగుతున్నా, నువ్వు అప్పిప్పించగలవ్. నాకిప్పించు. వడ్డీతో సహా ఇచ్చుకుంటాను. నాకీ సహాయం చెయ్యిరా. నీ పేరు చెప్పుకుని నా భార్యను బతికించుకుంటాను. నా భార్యా, పిల్లలూ, నేనూ అందరం నీకు ఋణపడుంటాం. నీ పేరు చెప్పుకుని నా ఇంట్లో దీపం వెలిగించుకుంటారా!'

అప్పుడుచలపతి డబ్బిప్పించ లేనన్లేదు!

ఒక స్నేహితుడికి సహాయం చేయబోతున్నందుకు సంతోషించాడు. గుండెల నిండా ఆనందం నింపుకుని అన్నాడు.

'నువ్వు నా బెస్ట్ ఫ్రెండ్‌వి. చెప్పు ఎంత కావాలి?'

శంకరం ఆశ్చర్యంగా, సుఖంగా అతని ముఖంలోకి చూశాడు.

'అవున్రా! నీక్కావలసిన డబ్బు నా దగ్గరుంది. నేనిస్తాను!

'చలపతీ! నిజమా ఇది!'

'ఒరేయ్ ఫూల్! హాస్యాలాడ్డానికిది సమయమనుకుంటున్నావా? చెప్పు. నీకెంత కావాలి?'

శంకరం మాట్లాడలేక పోయాడు. అతనికిదంతా అయోమయంగా వుంది.

'మాట్లాడరా!'.

'నువ్విచ్చే అప్పును వెంటనే తీర్చలేను రా. రెండు నెల్లయినా పడుతుంది'

'హుష్! దీనికా! ఫర్వేదు. వున్నప్పుడే యివ్వు. ఓ. కె?'

రెండొందలు కావాలిరా. డాక్టర్ ఆపరేషన్ చేసినందుకు నూటపాతిక. ఆపైన మందులు......'

చలపతి జేబులోనుంచి డబ్బుతీసి లెక్కపెట్టి—

'తీసుకో' అంటూ అతని చేతిలో పెట్టి మళ్లా అన్నాడు—

'పదహాస్పిటల్‌కు నేనూ వస్తాను'

అప్పుడు శంకరం కళ్లల్లో కన్నీళ్లు నిలిచాయి. వస్తున్న సంతోషాన్ని దిగమింగుకుంటూ గాద్గదికంగా అన్నాడు—

చలపతీ! ఇవేళ నాకు అమృతం పోశావురా. నువ్వుదేవుడివి. నీ మంచి మనసు నాకు దారి చూపించింది. నీ కాలికింద నల్లిలా బతుకుతారా. నీ సహాయం మరచిపోలేను' చలపతి చేతులను ఆప్యాయంగా పట్టుకున్నాడు.

* * *

చాలామంచిపని చేశారు. కష్టాల్లో వున్న ఒక స్నేహితునికి సహాయం చేశారు. మంచి పని చేయడానికి నాకు చెప్పాలా? మీరు భలేవారండి' అన్నది సుందరి నవ్వుతూ.

'నీముచ్చట తీర్చలేకపోయాను సుందరీ!'

'ముచ్చట ముందా! బ్రతుకు ముందా! తెలిసి సమాధానం చెప్పకపోతే......' పకపకా నవ్వేసింది.

'ఇదేం చెట్టెక్కిన భేతాళుని కథ కాదు.'

'కాదు గనుకనే అంటున్నాను. ఇప్పుడామెకెలా వుందండి?'

'ఫర్వేదన్నాడు డాక్టరు. ఈపాటికి ఆపరేషన్ చేసుండొచ్చు మనలాంటి మనుషులకు కష్టాలొస్తే భరించడం ఎంతకష్టమో శంకరాన్ని చూస్తే తెలుస్తుంది. అతని దుఃఖాన్ని చూడలేకపోయాను.

'అవునండి! సమయానికి మన చేతిలో డబ్బుందిగనుక సరిపోయింది. లేకపోతే, పాపం అతని స్థితి ఎలా వుండేదో.'

'నాకిప్పుడు సంతోషంగావుంది సుందరీ, నీ కోరిక తీర్చకుండాచేసినందుకు నువ్వెంత బాధపడి పోతావోనని అనుకున్నాను. నన్నర్థం చేసుకున్నావ్ నాకంతేచాలు.'

'రేపు మీతో హాస్పిటల్‌కు నేనూ వస్తాను. శంకరంగారి భార్యను చూస్తాను.

అమ్మనంటావా?'

'కాదు డార్లింగ్! నిన్ను రావద్దనడానికిదేం బాల్‌రూమ్‌డాన్స్‌కాదు. గనుక, రేపొద్దునే వెడదాం.'

* * *

అనుకున్న సమయానికి, డబ్బివ్వడానికి అతనేం బ్యాంకర్‌కాదు! అంతమాత్రాన చలపతి డబ్బు ఎగ్గొట్టాడనికాదు శంకరం కాస్త ఆలస్యంగా ఇచ్చాడంతే!.

'ఒరేయ్ చలపతీ! నీ చేతిమహిమ గొప్పదిరా. నా భార్య బతికి కులాసాగా వుంది. పుట్టినబాబు బొద్దుగా. ఎర్రగా ముద్దొస్తున్నాడ్రా. నువ్వు చేసిన ఈ సహాయానికి మేమేం నీ కివ్వలేకపోయినా బాబుకు నీ పేరు పెట్టుకున్నాం.'

'ఏమిట్రా ఇలా మాట్లాడుతున్నావ్? నా పేరు పెట్టడమేమిటి?'

శంకరం నవ్వి అన్నాడు—

'కష్టాల్లో ఆదుకున్న నీపేరుపెట్టుకోక ఆ దేవుడిపేరు పెట్టుకోమంటావా!'

చలపతి ఇంటికొచ్చేసరికి సుందరి కిటికీలో కూర్చుని మేజోళ్లల్లుకుంటోంది.

'దేవిగారికో శుభవార్త!'

సుందరి తలెత్తి నవ్వుతూ—

'నాకు శుభవార్తంటే మీకొచ్చాడు గనుకనా?' అన్నది.

'చూడు!' అంటూ జేబులోంచి డబ్బు తీశాడు.

'ఈ డబ్బెక్కడ దండీ,'

'శంకరం మన బాకీ ఇచ్చేశాడు. గనుక, రేప్రొద్దున మహారాజశ్రీ ఈ చలపతిగారు రాణీగారి కిష్టమైన ఆ చీరను తీసుకొస్తారు. ఆ చీరలో రాణీగా రెలావుంటారో తెలుసా?'

'ఆ చీర నా కొద్దండి'

'ఆలస్యమైందని కోపమా డియర్?'

అప్పుడు సుందరి గంభీరంగా ఐపోయి దృఢమైన స్వరంతో అన్నది—

'అంత ఖరీదైన చీర నాకొద్దు. అంత డబ్బుపెట్టి కొనగల తాహతు మనకులేదు'

'ఇప్పుడు డబ్బుందిగా'

'అలాగే వుంచనివ్వండి. అవసరంలో ఉపయోగపడుతుంది. ఈ డబ్బే లేకపోతే అనాడు శంకరంగారికి సహాయం చేయగలిగేవారా? ఆ చీర లేకపోతే మనకొచ్చే నష్టం ఏంలేదు.'

'వీల్లేదు. కొనవలసిందే, నీ ముచ్చట తీరే సమయానికి నువ్విలా అనుకోడం బావుండలేదు.'

'అవునండి. ఈ డబ్బువల్ల మనకు చాలా ఉపయోగముంది. ఒకవేళ చీర కొన్నా ఏం సుఖం చెప్పండి. ఆ చీరను చెక్కపెట్టెలో పెట్టుకోలేక నానాయాతన పడాలి. ఏ చిమ్మటలో, బొద్దింకలో తినేస్తాయనుకోండి. అప్పుడా చీర విలువ ఎంతుంటుందంటారు!

'సుందరీ!'

'మీకు దణ్ణం పెడతాను. నామాట వినండి. ఇంకో నాలుగునెలల్లో శంకరం గారికొచ్చిన అవసరమే మనకు రాదనే నమ్మకం ఏమిటి? అటువంటి స్థితేవొచ్చి నేను హాస్పిటల్లో జాయినయితే-మందులు కొనడానికి డబ్బులేక, ఎవరినీ అప్పడగలేక, దిక్కుతోచక రోడ్లంట తిరుగుతారా? అటువంటి స్థితి ఎందుకు తెచ్చుకోవాలి?' ఆమె కంఠం చలిలా వణికింది. కనుకొలుకుల్లో కన్నీళ్లు నిలిచాయి.

చలపతి భార్యకేసి ఆశ్చర్యంగా చూస్తూండిపోయాడు.

'ఏమిటండీ అలా అయిపోయారు? ఆ డబ్బు తీసుకెళ్ళి పెట్టెలో పెట్టండి. ఆ తర్వాత తీరుబడిగా నా కళ్లల్లోకి చూద్దురుగాని'

చలపతి లోపలకెళ్లాడు.

సుందరి కిటికీ దగ్గరకొచ్చి బయటకి చూసింది.

ఎదురింటి భవంతి కనిపిస్తోంది.

ఆ భవంతి లోపల నుంచి సునీత వస్తోంది. ఆమె నీటుగా ముస్తాబయింది గొప్పదయిన ఖరీదయిన చందనం రంగు చీరెలో మెరిసిపోతోంది. కొత్తరకం హాండ్ బాగ్ నూపుకుంటూ వయ్యారంగా హంసలానడుస్తోంది. బహుశా, పిక్చర్‌కో వెడుతూ వుంటుంది.

సునీత తోటలోకొచ్చింది. అక్కడామె కోసం కారు సిద్ధంగా వుంది. డ్రైవర్ వినయంగా నుంచున్నాడు సునీత చీర మీద లేతెండ కిరణాలు పడి ఆ చీర ధగ ధగా ప్రకాశిస్తోంది. గాలికి పమిట చెంగు ఆడుకుంటోంది.

సుందరి కిటికీలోంచి ఇదంతా చూసింది. కారులో కెక్కుతున్న సునీతనూ మెరిసిపోతున్న ఆమె చీరనూ చూసి సుందరి నవ్వుకుంది! ●

డాక్టర్ సలహా

# అతిమూత్ర వ్యాధి కల వారికి సహాయం

మీకు తెలిసిన వారికెవరికయినా డయాబిటిస్ లేక అతిమూత్రవ్యాధి ఉందనుకోండి, వారికి ఇన్సులిన్ తీసుకునే అలవాటు ఉందనుకోండి, ఒకసారి ఎప్పుడో ఈ మందు మోతాదు మించి తీసుకొనటం వల్ల విపరీతమయిన లక్షణాలు ఏవయినా కనిపించాయనుకోండి— అప్పుడు మీరు ఏమి చెయ్యాలి?—

అసలు ఈ లక్షణాలు ఎటువంటివి? ఇన్సులిన్ ఎక్కువ పుచ్చుకుంటే వచ్చేవి— అకస్మాత్తుగా జబ్బు చేసినట్లు అనిపించటం, బలహీనంగా అయి పోవటం, పాలిపోవటం, చర్మం తడిపడటం లేదా చెమటలు పట్టటం ఇవికాక నాడివేగం పెరుగుతుంది. కంటిపాపలు పెద్దవి అవుతాయి. చేతులూ, కాళ్లూ కొట్టుకొనటం కూడా జరగవచ్చు.



మనిషికి స్పృహ ఉంటె వెంటనే మిఠాయి బిళ్ళ, పంచదార, పళ్లరసం ఇటువంటి తియ్యటి వస్తువుని దేనినయినా తినిపించాలి. ఈ సంగతి ఎందరో అతిమూత్ర వ్యాధిగ్రస్తులకి తెలుసు కాబట్టి వారి జేబుల్లో తీపి వస్తువు ఏదో ఉంటుంది. దానిని వెలికితీసి తినిపించవచ్చు. జేబులో లేకపోతే చేతిసంచీలో చూడవచ్చు!]

తెలివితప్పిపోతే డాక్టరుని పిలవటం మంచిది. ఇటువంటప్పుడు తాగటానికి ఏదీ ఇవ్వరాదు— ఎందుకంటే, పొలమారి శ్వాస చెడిపోవచ్చు.

కొందరు పంటికీ, బుగ్గకీ మధ్యభాగంలో చక్కెర కొంత పెడ్తారు, లేదా కొన్ని చుక్కల చక్కెర కలిపిన నీళ్ళని అదే భాగంలో పోస్తారు. ఈ చర్యలవల్ల చైతన్యం తిరిగిరావచ్చు. రాకపోతే డాక్టరు కొన్ని స్పెషల్ మందులు ఇవ్వవలసి ఉంటుంది.

[హెచ్. ఎల్. హెర్షెన్‌సోన్